నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
07.
24 జనవరి 2024
పేజీలు 8

**రిజుల్ మైనీ**

మిస్ ఇండియా యూఎస్‌ఏ-2023గా రిజుల్ మైనీ నిలిచారు. న్యూజెర్సీలో డిసెంబర్ 10న నిర్వహించిన కార్యక్రమంలో ఆమె అందాల కిరీటాన్ని అందుకున్నారు. భారత సంతతికి చెందిన ఆమె మిచిగన్ యూనివర్సిటీ మెడికల్ విద్యార్థిని. వర్జీనియాకు చెందిన గ్రీష్మాభట్ రెండో స్థానంలో, నార్త్ కరోలినాకు చెందిన ఇషితా పాయి రాయికర్ మూడో స్థానంలో నిలిచారు.

# దవే, హేరో అనే విద్యావేత్తలు ఏ రంగంలో లక్ష్యాలను వర్గీకరించారు?

## జ్ఞానాత్మక రంగం

- జ్ఞానాత్మక రంగంపై పరిశోధన చేసింది- బ్లూమ్స్
- తెలుసుకోవడం, ఆలోచన చేయడం, సమస్యను పరిష్కరించడం
- జ్ఞానాత్మక రంగంలో ఉండే లక్ష్యాలు- 6
  1) జ్ఞానం 2) అవగాహన
  3) వినియోగం 4) విశ్లేషణ
  5) సంశ్లేషణ 6) మూల్యాంకనం
- ఈ లక్ష్యాలను సామాన్యత నుంచి సంక్లిష్టత ఆధారంగా వర్గీకరించారు.
- బ్లూమ్స్ విద్యాలక్ష్యాలను అండర్సన్, క్రాత్‌వోల్ (2001) రివైజ్డ్ టాక్సానమీ అనే పేరు పెట్టారు.

| బ్లూమ్స్ లక్ష్యాలు | అండర్సన్, క్రాత్‌వోల్ లక్ష్యాలు |
|---|---|
| జ్ఞానం | ధారణ కలిగి ఉండటం |
| అవగాహన/అవబోధన | అవగాహన చేసుకోవడం |
| వినియోగం | వినియోగించడం |
| విశ్లేషణ | విశ్లేషించడం |
| సంశ్లేషణ | సృజించడం |
| మూల్యాంకనం | విలువ కట్టడం |
| బ్లూమ్స్ వర్గీకరణ | అండర్సన్, క్రాత్‌వోల్ వర్గీకరణ |
| 6) మూల్యాంకనం | 6) సృజించడం |
| 5) సంశ్లేషణ | 5) విలువ కట్టడం |
| 4) విశ్లేషణ | 4) విశ్లేషించడం |
| 3) వినియోగం | 3) వినియోగించడం |
| 2) అవబోధన | 2) అవగాహన చేసుకోవడం |
| 1) జ్ఞానం | 1) ధారణ కలిగి ఉండటం |

- బ్లూమ్స్ వర్గీకరణలో జ్ఞానాన్ని మూడు రకాలుగా చెప్పారు
- అండర్సన్, క్రాత్‌వోల్ వర్గీకరణలో జ్ఞానాన్ని నాలుగు రకాలుగా వర్గీకరించారు

**బ్లూమ్స్ ప్రకారం జ్ఞానం**

1) విజయ సంబంధ జ్ఞానం
2) భావ సంబంధ జ్ఞానం
3) విధానపరమైన/వ్యవహారరూపమైన

**అండర్సన్, క్రాత్‌వోల్ ప్రకారం..**

1) విషయ సంబంధ జ్ఞానం
2) భావ సంబంధ జ్ఞానం
3) విధానపరమైన జ్ఞానం
4) అధి సంజ్ఞానాత్మక జ్ఞానం

**అధి సంజ్ఞానాత్మక జ్ఞానం రెండు రకాలు**

1) సంజ్ఞానాత్మక ప్రక్రియలకు సంబంధించిన జ్ఞానం
2) విద్యార్థి స్వీయ జ్ఞానం

**భావావేశ రంగం**

- ఈ రంగంపై పరిశోధన చేసింది డేవిడ్ క్రాత్‌వోల్
- అభిరుచి, అలవాట్లు, ఆసక్తులు మొదలైన అంశాల ఆధారంగా భావావేశ రంగంలో లక్ష్యాలను విడగొట్టారు.

**లక్ష్యాలు**

1) గ్రహించడం
2) ప్రతిస్పందించడం
3) మూల్య నిర్ధారణ
4) వర్గీకరణ
5) లాక్షణీకరణం (గుణీకరణ/శీల స్థాపన)

**మానసిక చలనాత్మక రంగం**

- ఈ రంగంపై పరిశోధన చేసింది- సింప్సన్, దవే, హేరో
- ఈ రంగంలో లక్ష్యాలు యాంత్రిక, అనువర్తిత, నైపుణ్యాలకు సంబంధించినవి.
- చేతిరాత, భాషణం, వ్యాయామం, ప్రయోగశాల, సాంకేతిక విద్య మొదలైనవి మానసిక చలనాత్మక రంగానికి చెందినవి.

**లక్ష్యాలు**

1) అనుకరణ, హస్తలాఘువం
2) అనువర్తన 3) నియంత్రణ
4) సమన్వయం 5) సహజీకరణం

- జ్ఞానాత్మక రంగంలో లక్ష్యాలు- 6 - హెడ్
- భావావేశ రంగంలో లక్ష్యాలు- 5 - హార్ట్
- మానసిక చలనాత్మక రంగంలో లక్ష్యాలు- 5 - హ్యాండ్స్
- 16 లక్ష్యాలు, 3H's

**బిట్స్**

1. **గుణీకరణ అనే లక్ష్యం ఏ రంగానికి చెందింది?**
   జ: భావావేశ రంగం
2. **కింది వాటిలో భావావేశ రంగానికి చెందిన లక్ష్యం ఏది? (4)**
   1) మూల్యాంకనం 2) అనుకరణ
   3) సమన్వయం 4) గ్రహించడం
3. **అభిరుచులు, అలవాట్లు, ఆసక్తులకు చెందిన అంశాల ఆధారంగా లక్ష్యాలు ఏ రంగంలో ప్రవేశ పెట్టారు?**
   జ: భావావేశ రంగం
4. **అండర్సన్, క్రాత్‌వోల్ అభిప్రాయం ప్రకారం జ్ఞానాత్మక రంగంలో 6వ లక్ష్యం ఏది?**
   జ: సృజించడం
5. **అనువర్తన అనేది ఏ రంగానికి చెందిన లక్ష్యం?**
   జ: మానసిక చలనాత్మక రంగం
6. **దవే, హేరో అనే విద్యావేత్తలు ఏ రంగంలో లక్ష్యాలను వర్గీకరించారు?**
   జ: మానసిక చలనాత్మక రంగం

మాతృభాష లక్ష్యాలు - స్పష్టీకరణలు

- బ్లూమ్స్ లక్ష్యాల ఆధారంగా చేసుకొని SCERT- 1973-74 'A Manual of School Level Seminar' అనే పుస్తకంలో మాతృభాషా లక్ష్యాలను పది రకాలుగా వర్గీకరించారు.

1) జ్ఞానం 2) అవగాహన
3) వినియోగం
4) వ్యక్తీకరణ/ నైపుణ్యం
5) రసానుభూతి/ ఆనందానుభూతి
6) భాషాభిరుచి
7) సముచిత మనోవైఖరి
8) సృజనాత్మకత
9) సంస్కృతీసంప్రదాయాలు
10) భాషాంత్రీకరణ



| జ్ఞానాత్మక రంగం | భావావేశ రంగం | మానసిక చలనాత్మక రంగం |
|---|---|---|
| 1) జ్ఞానం | 1) భాషాభిరుచి | 1) సృజనాత్మకత |
| 2) అవగాహన | 2) వైఖరి | 2) భాషాంత్రీకరణ |
| 3) వినియోగం | 3) సంస్కృతీసంప్రదాయాలు | 3) వ్యక్తీకరణ |
| | 4) రసానుభూతి | |

**జ్ఞానం**

- విషయాన్ని తెలుసుకోవడం, ఆలోచన చేయడం, సమస్యను పరిష్కరించడం

**స్పష్టీకరణలు**

1) జ్ఞప్తికి తెచ్చుకోవడం
2) గుర్తించండం

- జ్ఞానాన్ని మూడు రకాలుగా వర్గీకరించారు.
  1) విషయ జ్ఞానం 2) భాషా జ్ఞానం
  3) సాహిత్య జ్ఞానం

**విషయ జ్ఞానం**

- పాఠానికి చెందిన ఇతివృత్తం, పాఠం పూర్వకథ, పరకథ, నేపథ్యం, కవిపరిచయం, విశేషాంశాలు, సందర్భం

**భాషా జ్ఞానం**

- పాఠ్యాంశంలో ఉండే అర్థాలు, నానార్థాలు, పర్యాయపదాలు, వ్యతిరేక పదాలు, ప్రకృతి వికృతులు, సామెతలు, జాతీయాలు, సంధులు, సమాసాలు మొదలైన అంశాలు.

**సాహిత్య జ్ఞానం**

- ఛందస్సు, అలంకారాలు, నాయకానాయికి భేదాలు, నవరసాలు, రీతులు, కవి సమయాలు, పద్యం, గద్యం, నాటక స్వరూపాలు

**బిట్స్**

1. **అమ్మకోసం పాఠ్యభాగ రచయిత నన్నయ అని తెలియజేయడం. ఇది ఏ లక్ష్యానికి చెందింది?**
   జ: విషయ జ్ఞానం
2. **అగ్ని అనే పదానికి అగ్గి వికృతి పదంగా చెప్పడం. ఇది ఏ లక్ష్యానికి చెందింది?**
   జ: భాషా జ్ఞానం
3. **పద్యంలో ఒక పాదానికి గణాలను గుర్తించడం అనేది ఏ లక్ష్యానికి చెందింది?**
   జ: సాహిత్య జ్ఞానం

**అవగాహన**

- జ్ఞప్తికి తెచ్చుకున్న, గుర్తించిన జ్ఞానాన్ని అర్థం చేసుకోవడమే అవగాహన

**స్పష్టీకరణలు**

1) పోలికలు, భేదాలు చెప్పడం
2) గంభీర వివేచన చేయడం (దీర్ఘంగా ఆలోచించడం)
3) నేర్చిన విషయానికి తగిన సొంత ఉదాహరణలు ఇవ్వడం
4) నేర్చిన విషయాలను సూచించిన క్రమంలో వర్గీకరించడం
5) పద ప్రయోగం చేయడం (సారాంశం, తాత్పర్యం చెప్పడం)
6) సందర్భాలు చెప్పడం-సందర్భ సహిత వాక్యాలు చేయగలగడం
7) వివరించడం, విశ్లేషించడం, సంశ్లేషించడం, వివేచన చేయడం
8) అంశాల మధ్య సంబంధాలు స్థాపించడం
9) జరగబోయే కథను ముందే ఊహించడం
10) పద్య, గద్య అన్వయక్రమాన్ని పాటించడం

**వినియోగం**

- విద్యార్థి తాను నేర్చుకున్న, అవగాహన చేసుకున్న అంశాలను నిత్య జీవితంలో ఉపయోగించడమే వినియోగం.
- వినియోగాన్ని అనుప్రయుక్తం అంటారు.

**స్పష్టీకరణలు**

1) సెలవు చీటి రాయడం
2) బంధువులు, స్నేహితులకు ఉత్తరాలు రాయడం
3) ఉత్తరాలు రాసేటప్పుడు సూచనలు పాటించడం

**వ్యక్తీకరణ (నైపుణ్యం)**

- మూడు రకాలు. అవి..

1) పఠనరూప వ్యక్తీకరణ
   ఎ. స్పష్టంగా చదవడం
   బి. నిర్దిష్టంగా చదవడం
   సి. విషయ దోషాలు లేకుండా చదవడం
   డి. సముచిత వేగంతో (ధారాళంగా) చదవడం
   ఇ. అర్థవంతంగా చదవడం

**2) వాగ్రూప/ భాషణ వ్యక్తీకరణ**

ఎ. స్పష్టంగా మాట్లాడటం
బి. నిర్దిష్టంగా మాట్లాడటం
సి. ఉచ్చారణ దోషాలు లేకుండా మాట్లాడటం
డి. భావానుగుణంగా మాట్లాడటం

**3) లిఖితరూప వ్యక్తీకరణ**

ఎ. స్పష్టంగా, దోషరహితంగా రాయడం
బి. విరామ చిహ్నాలను పాటిస్తూ రాయడం
సి. రచనను పేరాగ్రాఫ్‌లుగా విభజించి రాయడం
డి. వేగంగా రాయడం

**ఆనందానుభూతి/ రసానుభూతి**

- చదువుతున్నప్పుడు, చెబుతున్నప్పుడు, వింటున్నప్పుడు, పాడుతున్నప్పుడు పద్యాలు, గేయాలు, వచన కవితలు మొదలైన ప్రక్రియలోని లయను, రసాన్ని ఆస్వాదించడమే రసానుభూతి.

**స్పష్టీకరణలు**

1) అర్థ భేదాలను గ్రహిస్తాడు (ధ్వన్యర్థాలను గ్రహించడం)
2) శైలి భేదాలను గ్రహించడం
3) పాఠ్యాంశంలోని రసవంతమైన ఘట్టాలను తెలుసుకోవడం
4) రచయిత ప్రతిభను, గొప్పతనాన్ని హృదయ పూర్వకంగా ప్రశంసించడం
5) తన్మయత్వాన్ని పొందడం
6) పాత్రోచిత్యాన్ని పాటించడం (పాత్రలకు తగిన విధంగా చేయడం)

**భాషాభిరుచి**

- మనస్సును ఒకదానివైపు ఆకర్షింపజేయడాన్ని అభిరుచి అంటారు- రాస్
- అవధానం కలిగించడానికి మనకు నిరంతరం తోడ్పడే మానసిక ప్రక్రియనే అభిరుచి అని పిలుస్తారు- బీఎన్ ఝా

**స్పష్టీకరణలు**

1) పాఠ్యాంశానికి సంబంధించిన మూలగ్రంథాలు చదవడం
2) సారస్వత సంఘాలు నిర్వహించడం, పాల్గొనడం
3) పద్యాలు, గేయాలు, ఉత్తమ గద్య భాగాలను ధారణ చేయడం
4) నిర్మాణాత్మక, విమర్శనాత్మక దృష్టిని పెంపొందించడం
5) సందర్భోచితంగా గ్రంథ రచనలను ప్రమాణంగా ఉదహరించడం

**సముచిత మనోవైఖరి (Attitude)**

- ఈ విద్యాబోధన లక్ష్యం విద్యార్థుల్లో ధనాత్మక ప్రవకర్తన మార్పులను ఆశిస్తుంది.

**స్పష్టీకరణలు**

1) ఆర్ద్రతా గుణంతో కూడిన ఆలోచనలను పెంపొందించడం
2) నేర్చిన పాఠ్యాంశానికి అనుగుణంగా సత్ప్రవర్తనను పెంపొందించుకోవచ్చు
3) కవులు, రచయితలు, కళాకారులను గౌరవించడం
4) మాతృభాష రచనలతో పాటు ఇతర భాషా రచనలను కూడా చదవాలి.
5) విమర్శను సహృదయంలో స్వీకరించడం
6) మూఢాచారాలు పాటించకుండా కాలానుగుణంగా వచ్చిన మార్పులను స్వీకరించి హేతుబద్ధంగా జీవించడం

**సంస్కృతీసంప్రదాయాలు పాటించడం**

స్పష్టీకరణలు

1) వివిధ రచనల్లోని ఆచార వ్యవహారాలను తెలుసుకోవడం
2) రచనలో కాల భేద ప్రభావాలను అవగతం చేసుకోవడం
3) పురాణాలు, ఇతిహాసాల్లోని విశేషాంశాలు గ్రహించడం
4) భారతీయ సంస్కృతి, తెలుగు సంస్కృతిని తెలుసుకోవడం
5) రచనలోని నీతిని గ్రహించడం

**సృజనాత్మకత**

- ఈ లక్ష్యం స్వతంత్ర రచనాశక్తిని తెలియజేస్తుంది.

**గణేష్**
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్

